01ATP25F_01ATP25F.qxd 25-10-2024 PM 10:56 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 26 అక్టోబర్ 2024 పేజీలు : 04

చెన్నేకొత్తపల్లి మండలంలో ఐదేళ్లపాటు తోపుదుర్తి భూ మాఫియా నడిచింది

- డాబాని రెవెన్యూ కార్యాలయంగా, పంచాయితీకి అడ్డాగా మార్చిన తోపుదుర్తి బ్రదర్స్..
- తోపుదుర్తి, భూదాహం వలన ఎంతో మంది నష్టపోయారు
- చెన్నేకొత్తపల్లి, ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునీత

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలాన్ని ఐదేళ్లపాటు తోపుదుర్తి భూ మాఫియా రాజ్యమేలిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మండి పడ్డారు. శుక్రవారం రెవెన్యూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా చెన్నేకొత్తపల్లి ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజా దర్బార్, కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆర్డిఓ మహేష్, మండల అ ధికారులతో కలసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ బాధలు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వచ్చిన వినతులను పరిశీలిస్తే ఎక్కడా చూసినా ఒకరి భూమి మరొకరిపై ఆన్‌లైన్‌లో మారిపోయిందని వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన సర్వేలో తప్పుల గురించి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయని చెన్నేకొత్తపల్లి-42, న్యామద్దల-15, ముష్టికోవెల-4, నాగసముద్రం-20, ప్యాదిండి-19, మేడాపురం-8, పులేటిపల్లి-20, కనుముక్కల-21, వెల్దుర్తి-1, గంగినేపల్లి-7 ఫిర్యాదులు చొప్పున మొత్తం మండలంలోని అన్ని గ్రామాల నుంచి 157 వినతుల్ని, ఆర్డిఓ, ఎమ్మెల్యే సునీత స్వీకరించారు. ప్రతి ఒక్కరితో ఓపికగా సమస్యలు విని, వాటిలో ఏమైనా తక్షణమే పరిష్కరించే వీలుందే మో చూడాలని అధికారులకు, ఎమ్మెల్యే సూచించారు. వారికి నిర్జీత గడువులోగా వారి వినతులపై స్పందన ఉండాలన్నారు. ఈ సందర్భంగా, ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. రైతుల బాధలు వింటుంటే.. గత ప్రభుత్వంలో వ్యవస్థ ఎంత దారుణంగా పని చేసిందో అర్థమవుతోందన్నారు. రైతులు తమ భూమి రికార్డులు మార్చేశారని, అధికారులు చుట్టూ తిరిగితే పట్టించుకోరని, పోలీసుల వద్దకు వెళ్తే తమకు సంబంధం లేదని ఇలా వేధింపులకు గురి చేశారన్నారు. ముఖ్యంగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అతని సోదరులు చెన్నేకొత్తపల్లిలో అనేక ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. ఎన్నో పంచాయితీలు చేసి భూములు కాజేశారన్నారు. డాబానే రెవెన్యూ కార్యాలయంగా, పంచాయితీలకు అడ్డాగా తోపుదుర్తి బ్రదర్స్ మార్చేశారన్నారు. భూములు ఇష్టానుసారం ఆన్‌లైన్‌లో పేర్లు మారిపోవడానికి చెన్నేకొత్తపల్లి-2 విఆర్ఓ మహేశ్వర్‌రెడ్డి క ఆరణమని, అలాంటి వ్యక్తిపై చర్యలుఎందుకు తీసుకోలేదని ఆమె ప్రశ్నించారు. పైగా ఆయనకు పుట్టపర్తి ప్రాంతంలో పోస్టింగ్ ఎలా ఇస్తారన్నారు. తోపుదుర్తి సోదరుల భూ మాఫియాను మొత్తం బయటకు తీస్తామని, బాధఙతులకు న్యాయం చేస్తామని, ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొనా న్నారు.

అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయండి

- అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మినారాయణతో కలిసి పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌తో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటి
- కర్నూలుకు వెళ్లి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి భరత్‌ని కలిసిన దగ్గుపాటి
- ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుపై చర్చించిన మంత్రి, ఎమ్మెల్యే
- అనంతపురం వచ్చి అన్ని అంశాల గురించి చర్చిద్దామన్న మంత్రి భరత్

మంత్రితో చర్చిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి.. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్‌కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. టిజి భరత్‌ను అనంతపురం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియమించిన నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ఆయన్ని కర్నూలు నగరానికి వెళ్లి కలిశారు. అనంతపురం నియోజకవర్గ పరిశీలకుడు లక్ష్మినారాయణతో కలిసి మంత్రి కార్యాలయంలో టిజీ భరత్‌తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంతోపాటు పలు అంశాల గురించి చర్చించారు. జిల్లాలో

మంత్రికి పుష్పగుచ్చాలు అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

పరిశ్రమలు ఏర్పాటుచేస్తే.. గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయన్నారు.

అనంతపురం నగరంలో కూడా మహిళలు ఎక్కువ మంది ఉన్నారని, వారు పనిచేసేందుకు ఉత్సాహంగా ఉన్నా.. సరైన ఉపాధి లేదన్నారు. అందుకే అనంతపురంకి సమీపంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. వేల మందికి ఉపయోగపడే అవకాశం ఉందన్నారు. మరోవైపు ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి, చిన్న, సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి తీసుకొచ్చిన అన్ని అంశాలపై మంత్రి భరత్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే అనంతపురం వస్తానని అక్కడ అన్ని అంశాలు చర్చించుకుందామని భరత్ తెలిపారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోండి

-పంటల బీమా ప్రీమియం చెల్లించేలా రైతులకు అవగాహణ కల్పించాలి -జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



సమావేశంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, అక్టోబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:

గత వారం రోజుల పాటు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వార్షల కారణంగా పరిశుభ్రత అంశాలపై, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్‌తో కలసి డిపిఓ జిల్లా వైద్యశాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, డిసిహెచ్ఓ, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులతో సీమక్షించారు. ముఖ్యంగా వాటర్ ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, ఎక్కడా కూడా వర్షపు నీరు నిల్వఉండకుండా చూడాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రణాళికలు చేపట్టాలని, ప్రజలెవరూ విషజ్వరాల బారిన పడరాదనిఇంటింటి సర్వే కార్యక్రమం చేపట్టాలని సూచించారు.

ధర్మవరంలో చేనేత మగ్గం గుంతల్లో నీరు చేరడంను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నీరు తొలగించే విధంగా పనులు పూర్తిచేయాలని, దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలపై ఏరోజుకు ఆరోజు రీజాయిండర్స్ సమర్పించాలని ఆదేశించారు. జిల్లా వైద్యాధికారులు డ్రైడే ఫ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమత, డిఎంహెఓ ఓ నాగమల్లేశ్వరి, డిసిహెచ్ఓ తిప్పేంద్రనాయక్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి మల్లికార్జునప్ప, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రస్తుత రబీ సీజన్‌లోవరి, టమోట, వేరుశనగ పంటలకు సంబంధించి 2024-25 సంవత్సరానికి రైతులు పంటల బీమానుడిసెంబర్ నెలాఖరులోపు చెల్లించుకోవాలని శ్రీతస్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తెలియజేశారు. ఈ మేరకు ప్రజలకు అవగాహనకల్పిలంచాలని టమోటకు డిసెంబర్ 15లోపే ప్రీమియంచెల్లించాల్సి ఉంటుందన్నారు. శుక్రవారం సాయంత్రి కలెక్టరేట్‌లోనివీడియోకాన్ఫరెన్స్ హాలు నుండి వ్యవసాయ అనుబంధశాఖలు,బీమాకు సంబంధించిన అధికారులతోసమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 2019 ముందు నాటి పంటల బీమావిధానమే అమలులో ఉంటుందని, ప్రధానమంత్రి ఫసల్‌బీమా, వాతావరణ ఆధారిత బీమా పథకాలపై రైతులకు అవగాహనకల్పిం చాలన్నారు. సిసి ఆర్‌సి కార్డు కార్డుదారులకు లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న దన్నారు. వరికి రూ.630లుడిసెంబర్ 31లోపు, వేరుశనగకు రూ.480లు డిసెంబర్ 31లోపు, టమోటకు ఎకరంకు రూ.1600 చొప్పున బీమాప్రీమియం చెల్లించాల్సి ఉంటుందన్నారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన వర్షాలకు పంట, ఇతర నష్టాల అంచనాల జీబితాలను రెండురోజుల్లో రూపొందించాలని, సామాజిక తనిఖీ కొరకు ఆయా రైతు సేవా కేంద్రాల్లో , సచివాలయాల్లో ఉంచి తనకు సమర్పించాలని, తద్వారా ప్రభుత్వఆనికి నివేదిస్తామని కలెక్టర్ తెలియజేశారు. వ్యవసాయ సిబ్బందికి ఆన్‌లైన్ విధానంలో రేపటి నుండి శిక్షణ తరగతులు నిర్వహించాలని జిల్లాకలెక్టర్ జిల్లా వ్యవసాయాధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి వై.వి.సుబ్బారావు, సిపిఓ విజయ్‌కుమార్, ఎల్‌డిఎం రమణకుమార్, ఉద్యాన శాఖ అధికారిచంద్రశేఖర్, ఇన్సూరెన్స్ ప్రతినిధులు దాసు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఎస్‌పి , సమావేశానికి హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని జీవితాలను కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి క్లయిమ్ సెటిల్‌మెంట్ కమిటీ, రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అక్కడ రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరగుతున్నాయని రోడ్డు ప్రమాదాలను మరణాలను తగ్గించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్‌రోడ్డు, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకనూ ఎక్కడైనా చేయవలసిన అవసరముంటే ఇందుకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ద్విచక్రవాహనం పడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఎన్‌జిఒ కలిసి నిర్వహించాలన్నారు. ఫ్యాన్సీ హెల్మెట్ ధరించిన వారిని గుర్తించి నగదు అవార్డును ప్రకటించడం ద్వారా వాటిని ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు. త్రిబుల్‌రైడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతపురం నగరంలో 40సిసి కెమెరాను ఇన్‌స్టాలేషన్ పూర్తి చేసేందుకు టెండర్లను ఇప్పటికి రెండుమార్లు పిలవడం జరిగిందని ఎవరు ముందు రాలేదని మున్సిపల్ అధికారులు తెలపగా మరొకమారు టెండర్లు పిలిచి ఎవరూ రానిపక్షంలో ప్రభుత్వ నియమనిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అనంతపురం మున్సిపల్ అధికారులకు సూచించారు. జిల్లాలో 125 సిసి కెమెరాలు 4 మెగా పిక్చర్స్ వర్కింగ్‌లో వున్నాయని దీనిని 8 మెగా పిక్చర్స్‌గా అప్‌డేట్ చేయాలని పోలీసుశాఖ వారు కోరారని దీనికి సంబంధించి ఏడు రోజుల్లోగా పనులు పూర్తి చేయాలని అనంతపురం కార్పోరేషన్ అధికారులను ఆదేశించారు. నగరంలో సాక్షి ఆఫీస్ రూట్‌లో, శిల్పారామం, కళ్యాణదుర్గం రోడ్డు, తపోవనం రోడ్డులో లైటింగ్ ఏర్పాటు, తదితర ఏర్పాట్లు చేయడం జరిగిందని దీని ద్వారా ప్రమాదాలు తగ్గాయని తెలిపారు. అనంతరం జిల్లా ఎస్‌పి జగదీష్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్లలో ఒక సంవత్సరకాలంలో 13 ప్రమాదాలు జరిగాయని అందులో 15 మంది మరణించారని మనం గుర్తించిన బ్లాక్ స్పాట్స్‌లో మరలా ప్రమాదాలు జరుగుతున్నాయంటే వీటిపై ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగంలో వారు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన తెలియచేశారు. ఈ సమావేశంలో డిటిసి వీర్రాజు, ఏపిఎస్ఆర్టీసి ఆర్ఎం సుమంత్, జిల్లా సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఎం డాక్టర్ ఈబి.దేవి, డిసిహెచ్ఎస్ పాల్ రవికుమార్, డిఎస్‌పిలు, జిల్లా ఎన్‌టిఆర్ వైద్యసేవ కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి నేషనల్ హైవే అధికారులు, ట్రాఫిక్ సిఐ, వివిధ శాఖల అధికారులు, ఎన్‌జిఒలు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు

- సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి
- సభ్యత్వ నమోదు ద్వారా కలిగేప్రయోజనాలను వివరించండి
- పార్టీ శ్రేణులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచనలు

చెన్నేకొత్తపల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నేటి నుంచి రాప్తాడు నియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీ చేపట్టబోయే సభ్యత్వ నమోదును ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత టిడిపి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. శుక్రవారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో, ఎమ్మెల్యే సభ్యత్వ నమోదుపై నాయక ులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ జనం నుంచి వచ్చిన పార్టీ అని మన బలం ఏంటన్నది ఈ సార్వత్రిక ఎన్నికల్లోనే అర్థమైందని ఎమ్మెల్యే అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృద్ధి.. సంక్షేమ కార్యక్రమాలతో మన పార్టీపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడిందన్నారు. మన పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, ఒక్కొక్కటిగా నెరవేరుస్తో ందన్నారు. ఈ దీపావళికి ప్రతి కుటుంబానికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం పార్టీ అధిష్టానం సూచించిన విధంగా శనివారం నుంచి సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొనాలన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి కూడా వివరించారు. వంద రూపాయలతో సభ్యత్వం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

తీసుకుంటే, రెండేళ్లపాటు 2 లక్షల వరకు ప్రమాద భీమా సౌకర్యం ఉండేదని, కానీ ఇప్పుడు అదే వంద రపాయలతో 5 లక్షల వరకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించారన్నారు. కుటుంబ పెద్ద దురదృష్ట వశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి తే, వారి పిల్లల చదువులు, ఉద్యోగాలు, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తుం దన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే.. శాశ్వత సభ్యత్వం ఉంటుందన్నారు. భవిష్యత్తులో కార్యకర్తలకు, నాయకులకు ఏవైనా పదవులు రావాలన్నా కచ్చితంగా సభ్య త్వ నమోదు తప్పని సరిగా ఉండాలన్నారు. సభ్యత్వ నమోదు అన్ని మండ లాల్లో ప్రారంభమవుతుందని, ప్రతి మండలంలో, ప్రతి రోజు ఒకొ క్క గ్రామంలో ఇతర జిల్లాల నుంచి వచ్చి ఇ ద్దరు సభ్య లతోపాటు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ఉంటుందని వివరిం చారు. నాయకులు మన పార్టీ సానుభూతి పరుల ఇళ్ల వద్దకు వెళ్లి ఈ కార్యక్రమం నిర్వహించే బాధ్యత తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచిం చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మ ఉత్యాలరెడ్డి, హిందూపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, అంకె అమరేంద్ర వడ్డే దుర్గ, ఏపిసినా, రామ్ సుబ్బమ్మ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అపార్ కార్డుల ప్రక్రియ వేగవంతం

- జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్

పుట్టపర్తి, అక్టోబర్ 25, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులందరికీ అపార్ (ఆటోమెటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) గుర్తింపు నంబర్ల నమోదు ప్రక్రియనువేగవంతం చేస్తున్నట్లు శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ రాష్ట్ర పాఠశాలలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్‌కు వివరించారు. అపార్ ఐడి జారీ, మెగాడిఎస్‌సిలో పోస్టుల వారీగారిజర్వేషన్ రోస్టర్ పాయింట్ల ఖరారు,రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశాలు తదితర అంశాలపై విద్యాశాఖ కమీషనర్ డా.విజయరామరాజుతో కలసి సెక్రెటరియేట్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్‌లతో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర పాఠశాలల, విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి కోన శశిధర్ సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట విద్యా సంస్థల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు అపార్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

ఐడి కార్డులు నమోదు ప్రక్రియను వేగవంతం చేస్తున్నామన్నారు.

విద్యార్థులు తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలి

అపార్ ఐడిని విద్యార్థులు తప్పక రిజిస్టర్‌చేసుకోవాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ శుక్రవారం ఓ ప్రకటనలో కోరారు. శ్రీసత్యసాయి జిల్లాలో 1వ తరగతినుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మొదటి దశ విద్యార్థి యొక్క వివరాలు అడ్మినిస్ట్రేషన్ నందు రిజిస్టర్ నందు మరియు ఆధార్ నెంబర్ ఒకే విధాంగా ఉండేటట్లు చూసుకోవాలని,ఆధార్ కార్డు నందు తప్పుగా ఉన్న యెడల గ్రామ సచివాలయంనందు ఆ వివరాలు ఆధార్ కార్డు నందు సరిచూసుకోవాలనితెలియజేశారు. తల్లిదండ్రులు దగ్గర నుండి సమ్మతి పత్రం తీసుకొని విద్యాఇర్థ వివరాలను యుడిఐఎస్ఇటి పోర్టల్ నందు అప్‌లోడ్ చేయాలని, ఈ ప్రక్రియ అంతా నవంబర్ 30వ తేదిలోపు పూర్తి చేయాలని తెలియజేశారు.

02ATP27_02ATP27.qxd 25-10-2024 PM 10:49 Page 1

నాయీబ్రాహ్మణులకు దేవాలయాల్లో ప్రాధాన్యత ఇవ్వడంపై హర్షం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే

నాయీబ్రాహ్మణులకు దేవాలయాల్లో ప్రాధాన్యత ఇవ్వడంపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగానే మాట నిలబెట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూలిన సూగేపల్లి వంతెన

బ్రహ్మసముద్రం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

కూలిన బ్రిడ్జిని చూపుతున్న గ్రామస్తులు

బ్రహ్మసముద్రం మండలం సూగేపల్లి సమీపంలోని వంకలో ఉన్న వెంతన (బ్రిడ్జి) ఇటీవల కురిసిన వర్షాల దాటికి శుక్రవారం ఒక్కసారిగా కూలింది. సూగేపల్లి నుంచి కోనాపురం వెళ్లే దారిలో వాహన రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పిఆర్ ఎఈ విజయకృష్ణ, సర్పంచు వనిత మల్లికార్జున, స్థానిక నాయకులు కూలిన వంతెనను పరిశీలించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తాత్కాలిక పనులు చేపట్టారు.

స్టోర్ డీలర్ల సమావేశం

బెలుగుప్ప, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మాట్లాడుతున్న తహశీల్దారు

బెలుగుప్ప మండల తహశీల్దారు కార్యాల యంలో తహశీల్దారు షర్మిల ఆధ్వ ర్యంలో మండ లంలోని స్టోర్ డీలర్లు సమావే శంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సిఎస్‌డిటి డి.మహబూబ్‌బాషా మాట్లాడుతూ.. ఒకటో తారీఖు నుంచి 17వ తారీఖు వరకు ప్రతి ఒక్క రేషన్‌కార్డుకి బియ్యం అందించాలని, కొత్త రేషన్ డీలర్లకు ఇంటి ముందు బోర్డు ఏర్పాటు చేసి వారి పేరు, సెల్‌ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ఎండియు ద్వారా రేషన్‌ను పంపిణీ చేయాలని స్టోర్ డీలర్లకు తెలిపారు. ఈకార్యక్రమంలో స్టోర్‌డీలర్లు, అధికారులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో పర్యటించిన ఉద్యాన అధికారి

బెలుగుప్ప, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఉద్యాన పంటలను పరిశీలిస్తున్న అధికారి

మండల పరిధిలో గంగవరం గ్రామంలో కళ్యాణదుర్గం డివిజన్ ఉద్యాన అధికారి కృష్ణ తేజ, ఉద్యాన పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2024-25 సంవత్సరంలో దానిమ్మ, బొప్పాయి, చీనీ, అరటిలాంటి సంబంధిత పంటలకు రాయితీలు ఇస్తామని తెలిపారు. అందులోభాగంగా హైబ్రిడ్‌కు చెందిన బంతిపూలు, కణకాంబరాలు, లింబి పూలు సాగు లాంటివి హెక్టారుకు 3వేలు రూపాయలు అందిస్తామని, ఉల్లి, బెండ, వంగ, కూరగాయలను పండించిన రైతులకు ఒక హెక్టారుకు 3వేలు అందజేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు 40 నుంచి 50 శాతం రాయితీ ఇస్తామని తెలిపారు. అనంతరం ఉద్యాన పంటలను రైతు సిబ్బందితో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం

బెలుగుప్ప, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సిఐ మాట్లాడుతున్న దృశ్యం

మండల కేంద్రంలో కెజిబివి పాఠశాలలో ఉరవకొండ సిఐ యం.చిన్నగౌన్ ఆధ్వర్యంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంను పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పోలీసుల వల్ల ఆడ పిల్లలకు, మహిళలకు రక్షణ ఉంటుందని ఆ నాడు చైనా యుద్ధంలో పోలీసులు పంపినప్పుడు పోలీసులు చనిపోవడం వల్ల ఆ అమర వీరులు చనిపోవడం వల్ల ఆరోజు నుంచి పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 21న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో ఆ పాఠశాలకు చెందిన విద్యార్థులు మీసమస్యలు ఏమైనాఉంటే మాకుతెలియజేయాలని విద్యార్థులను కోరారు. పోలీసు అమర వీరుల దినోత్సవం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మీరు రాబోయే రోజుల్లో సైబర్ నేరాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. అందులోభాగంగా పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం అన్నింటికీ మించినది అమ్మ ఒక్కటే అని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ, కెజిబివి ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు, సిబ్బంది, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు సమాజ రక్షకులు

లేపాక్షి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

జనసేన నాయకున్ని సన్మానిస్తున్న దృశ్యం

జర్నలిస్టులు సమాజ రక్షకులు అని జనసేన పార్టీ మండల సీనియర్ నాయకులు బిసలమానేపల్లి లోకేష్ అన్నారు. లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న లేపాక్షి దుర్గాదేవి ప్రెస్‌క్లబ్ నిర్మాణానికి ఆయన 50,116 రూపాయల విరాళాన్ని అందచేశారు. నిర్మాణ సమయంలో తమ వంతు సహాయ సహకారాలతో పాటు పార్టీ సహాయ సహకారాలు అందిస్తుందని లోకేష్ తెలిపారు. అనంతరం సీనియర్ పాత్రికేయ సభ్యులు లోకేష్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.

పాఠశాలల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభం

శాంతి కపోతాలు ఎగురవేస్తున్న దృశ్యం

హిందూపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త

హిందూపురంలోని ఎంజిఎం క్రీడామైదానంలో శుక్రవారం 68వ రాష్ట్రస్థాయి అండర్-14 బాల, బాలికల ఫుట్‌బాల్ క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. వివిధ జిల్లాల నుండి 520 మంది ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించి ముందుగా జాతీయ క్రీడాపతాకాన్ని తరువాత ఎస్‌జిఎఫ్ క్రీడా పతాకాన్ని అతిథులు ఎగురవేశారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనం

ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతున్న దృశ్యం

స్వీకరించారు. క్రీడాకారులు చేసిన మార్చ్‌ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా పోటీలను లాంచనంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు మూడు రోజుల పాటు జరుగుతాయి. అన్ని జిల్లాల నుండి ప్రతిభ చూపిన క్రీడాకారులను రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసి జాతీయస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని ఆర్గనైజర్స్ తెలియచేశారు. శాంతికి చిహ్నమైన శాంతి కపోతాన్ని కూడా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసులు, కౌన్సిలర్ డిఇ రమేష్, హిందూపురం ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షులు కెవి అనిల్‌కుమార్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ మొర్రార్జియాదవ్, ఆర్గనైజింగ్ సెట్రకరీ లోకనాథ్, ఆర్‌డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ సాయికృష్ణ, ఏపి రాష్ట్ర ఫుట్‌బాల్ సంఘం ఉపాధ్యక్షులు వేణుగోపాల్, టోర్నమెంట్ అబ్జర్వర్ అనిల్‌నాయక్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి రామకృష్ణ, అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయ సంఘం నాయకులు సురేష్‌కుమార్, రామకృష్ణ, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహం ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

హిందూపురం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

దాతను సత్కరిస్తున్న వై.చంద్రశేఖర్

పట్టణంలోని సూగూరు శ్రీఆంజనేయస్వామి దేవాలయం మైదానంలో ఏర్పాటు చేస్తున్న 32 అడుగుల ఏకశిల భారీ హనుమాన్ విగ్రహం కోసం లక్ష రూపాయల విరాళాన్ని ఈడిగ ఆదిలక్ష్మమ్మ, ఎస్ఎన్ శ్రీనివాస్ అందచేశారు. విగ్రహం నిర్మాణ కమిటీ అధ్యక్షులు వై.చంద్రశేఖర్, కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సత్కరించారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితురాలకు 20వేలు ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం టౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక అనాథ బాధితురాలికి ఆపన్నహస్తం అందించారు. ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్. విరాల్లో కెళ్తే.. కళ్యాణదుర్గం పట్టణానికి చెందిన వన్నూరు బి తన జీవనాధారం కోసం తోపుడు బండిలో పండ్ల వ్యాపారం చేసేది. అనంతపురంలో తోపుడు బండి తోసుకుంటూ వెళ్తున్నప్పు డు గుర్తు తెలియని ద్విచక్ర వాహనం ఢీ కొని వెన్నెముఖ, కాళ్లు విరిగింది. ఈమెకు భర్త, పిల్లలు ఎవరూ లేరు ఈమె ఒక అనాథ..! ప్రస్తుతం వన్నూరు బీ కర్నూలు పట్టణంలో ఓ కార్పోరేట్ ఆసుపత్రిలో ప్రాణాపాయంలో చికిత్స పొందుతోంది. ఇప్పటి వరకు ఈమె బంధువులు చికిత్స చేయించారు. ప్రస్తుతం ఆపరేషన్ చేయించే స్థోమత తమకులేదని వన్నూర్ బి బంధువులు తెలిపారు. కళ్యాణదుర్గం పట్టణ యువకులు ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్‌కు ఈమె దీన స్థితి తెలియజేయగా ట్రస్ట్ తరపున రూ.20,000 చెక్‌ను వన్నూరు బి బంధువులకు అందించారు. ప్రాణాపాయంలో వన్నూరుబిను ఆదుకున్నందుకు పండ్ల వ్యాపారులు, పట్టణ యువకులు, ముస్లిం సోదరులు, ట్రస్ట్ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మైదుగోళం పాఠశాల అదనపు గదులకు రూ.30 వేలు విరాళం

విరాళం అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని మైదుగోళం ప్రాథమికోన్నత పాఠశాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 30 వేల రూపాయల విరాళాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదుల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని స్థానిక టిడిపి నాయకులు మండల కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి తాత్కాలిక గదులు నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం మండల టిడిపి కన్వీనర్ జయప్ప ద్వారా అదనపు గదుల నిర్మాణం కోసం 30 వేల రూపాయలను ఉపాధ్యాయులకు అందచేశారు. ప్రస్తుతం తాత్కాలిక అదనపు గదులు నిర్మిస్తామని ఇందుకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే బాలకృష్ణకు ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, స్థానిక సర్పంచు రామచంద్రారెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ షాజు, నాయకులు మూర్తి, రామాంజి, ఖలీల్, ముబారక్, ఎంఎన్ నాగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు రాని సమావేశం ఎందుకు ఎంపీటీసీ

డి.హిరేహాళ్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి పవిత్ర..

అధికారులను ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ గంగాధర

ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాల్సిన అధికారులు మండల సాధారణ సర్వసభ్య సమావేశంకు హాజరు కానప్పుడు సమావేశాలు ఎందుకని మురడి ఎంపీటీసీ గంగాధర ఎంపీడీఓ దాస్ నాయక్‌ను ప్రశ్నించారు. శుక్రవారం డి. హిరేహాళ్ మండల సాధారణ సర్వసభ్య సమావేశ మును ఎంపీడీఓ, ఎంపిపి పవిత్ర అధ్యక్షతను నిర్వహించారు. ఈ నేపథ్యంలో సర్వసభ్య పమావేశంకు పలు శాఖలకు సంభందించిన అధికారులు హాజరుకాకపోవ డంతో సమావేశంకు అధికారులు హాజరు అయ్యేదాక సమావేశం నిర్వహిం చరాదని ఎంపీటీసీ పట్టు పట్టారు. సమావేశంకు హాజరుకాని అధికారులపై ఆయా శాఖలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయాలని సమావేశంలో ఈ విషయాన్ని తీర్మానించాలని ఎంపీటీసీ ఎంపీడీఓ ను కోరారు. ఎంపీడీవో అందుకు అంగీకరించి తప్పక ఈ విసయాం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి వచ్చే సర్వసభ్య సమావేశంకు ఆయా శాఖల అధికారులు అందరూ హాజరయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటామని తెలపడంతో సభ ప్రారంభమైంది. రెవెన్యూ, వ్యవసాయ, విధ్య, విద్యుత్తు, ఉద్యానవన, ఆర్డబ్ల్యూఎస్, పీఆర్, పశువైద్య, ఎన్ఆర్ఈజీఎస్, వెలుగు, ఆరోగ్య, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖలకు సంభందించిన అధికారులు ఆయా శాఖలకు చెందిన సమాచారం ను సభ్యులకు తెలియపరచగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పారు. చెర్లోపల్లి ఎంపీటీసీ మొండి మల్లికార్జున మాట్లాడుతూ సోములాపురం చెర్లోపల్లి గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని మురికంత రోడ్లపైన ఉంటుందని, వర్షం పడితే వరద నిరంతా ఇళ్ళలో చచేరుతుందని ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆయన ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్ళారు. అందురు స్పందించిన ఎంపీడీవో క్షేత్రస్థాయిలో సమస్యను పరిశీలించి పరిష్కారంకు అవసరమైన ఏర్పాట్లను చేపట్టాలని పి ఆర్ ఏఈ సుధాకర్‌కు సూచించారు. ఈ ససాధారణ సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలను వచ్చే సర్వసభ్య సమావేశానికి పరిష్కరించాలని సభ్యులు అధికారులకు తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సభ్యులందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సర్వసభ్య సమావేశంలో తహసీల్దార్, అనిల్ కుమార్, సిడిపీఓ పద్మావవతి, ఏవో కిషోర్ కుమార్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి మౌనిక, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనుంజయ, విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీరెడ్డి, ప్రజా ప్రతినిధులు, వైస్ ఎంపీపీ లింగయ్య,ఓ ఆప్షన్ సభ్యులు అబ్దుల్, ఎంపీపీ సలహాదారులు, మండల వైకాపా కన్వీనిర్ వన్నూరుస్వామి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు అభినందన సభ

క్రీడల్లో విజయం సాధించిన విద్యార్థులు

డి.హీరేహాళ్, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి క్రీడల పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రోత్సహించి అభినందించడం ఎంతో గర్వకారణమని ఎంపిటిసి మొండి మల్లికార్జున కొనియాడారు. శుక్రవారం డి.హీరేహాళ్

పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిటిసి

మండలంలోని సోమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు కుమారి ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు రామాంజినేయులు, అశోక్‌లు ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభలో ఎంపిటిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ నేపథ్యంలో జిల్లాస్థాయి నెట్‌బాల్ క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించిన అండర్ 17పాఠశాల విద్యార్థి హెచ్.ప్రవీణ్ నవంబర్ 8 నుండి 10వరకు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగే రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడలో పాల్గొనడం పాఠశాల ముందు తరాల విద్యార్థులకు ఆదర్శమని ఆయన తెలిపారు. అండర్ 14విభాగం బాలికల విభాగం నుండి రషీద, పూజ, బాలుర విభాగం నుండి కృష్ణ, అంజి, అజయ్, కార్తీక్‌లు రాష్ట్రస్థాయిలో విశాఖపట్నం జిల్లా గాజువాక మండలం కనితి పాఠశాల ఆవరణలో జరుగు క్రీడల్లో పాల్గొనడం అభినందించదగ్గ విషయమని ఆయన చెప్పారు. ఈ అభినందన కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి బృందం, విద్యాకమిటి ఛైర్మెన్ గంగాధర, తెదేపా నాయకులు బీమలింగ, శంకర్ పాల్గొన్నారు.

అఖిలభారత పశుగణన ప్రారంభం

లేపాక్షి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలో అఖితభారత పశుగణన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప, తదితరులు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం లేపాక్షిలోని ఏడి మోహన్‌రావు నేతృత్వంలో అఖిల భారత పశుగణన గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జయప్ప మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గ్రామాల్లోని ఆవులు, గేదెలు, కుక్కలు, కోళ్లు, పిల్లులు, పందులతో పాటు పలు జీవుల పశుగణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశంలో ప్రజలు ప్రజల పెంపకంలో వున్న సమస్త జీవరాశాలు గణన కార్యక్రమాన్ని చేపట్టడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 25 నుండి 2025 ఫిబ్రవరి 28వతేదీ వరకు కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, పశువైద్యులు హేమలత, పశువైద్య సహాయకులు పాల్గొన్నారు.

గోడపత్రికను విడుదల చేస్తున్న దృశ్యం

హత్య కేసును ఛేదించిన పోలీసులు

- మూడు రోజుల్లోనే నింధితులు పట్టివేత
- భార్య, ఆమె ప్రియుడే అంతకులు
- ఇన్‌చార్జ్ డిఎస్పీ మహేష్

పెనుకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త:

విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డిఎస్పీ మహేష్, సీఐ రఘువన్

గుర్తుతెలియని వ్యక్తిని హత్య చేసి నమూడు రోజుల్లోనే పోలీసులు హత్య కేసును చేదించి నింధితులను పట్టుకున్నా ఘనత పోలీసులది. నింధితులు అత్యంత పకడ్బందీగా హత్య గావింపబడిన వ్యక్తి వివరాలు అందకుండా పకడ్బందీగా హత్యచేసి మృతదేహాన్ని 80%కాల్చివేసినప్పటికి పోలీసులు చాకచక్యంగా దర్యాప్తు చేసి నింధితులను కటకటాలపాలు చేశారు. పట్టణంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఇన్‌చార్జ్ డిఎస్పీ మహేష్ వెల్లడించిన వివరాల ఇలా ఉన్నాయి. ఈ నెల 22వ తేదీన రొద్దం మండలం ఎల్జిబినగర్ సమీపంలో ఈత వనంలో 30సంవత్సరాల వయస్సు కలిగిన పురుషుని మృతదేహం పూర్తిగా ఖాళీ ఉండడం స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారన్నారు. వ్యక్తి వివరాలు తెలియజేసే ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికి సంఘటన స్థలంలో పెయింటింగ్‌కు సంబంధించిన కూపన్లు లభించడంతో మృతుడు పెయింటర్‌గా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలంలో లభించిన మృతదేహాన్ని వస్తువులను సోషల్ మీడియాలో ప్రకటించడంతో మృతుని వివరాలు తెలిసి వచ్చాయన్నారు. మృతుడు పరిగి మండలం సిరికోలం గ్రామానికి చెందిన కురుబ రమేష్(32)గుర్తించామన్నారు. కేసు దర్యాప్తులో రమేష్‌కు పరిగి మండలం కేతేపల్లికి చెందిన యువతితో వివాహమైందన్నారు. రమేష్ తాగుడుకు బానిసై తరుచు భార్యను వేధించుచుండడంతో భర్తను వదిలి పుట్టింటికి వెళ్ళిందన్నారు. తదనంతరం ఆమె కేతేపల్లి గ్రామానికి చెందిన చాకలి రాజుతో వివాహేతర సంబంధం పెట్టుకొని జీవనం కొనసాగిస్తుందన్నారు. అయితే భర్త రమేష్ అడ్డు తొలగించోవడం కోసం ప్రియుడు చాకలి రాజు అతని మేనమామ చాకలి సుబ్బరాయప్పలతో కలిసి పథకం ప్రకారం రమేష్‌ను హత్య చేశారన్నారు. ఈ నెల 19వ తేదీన సుబ్బరాయప్ప మృతుని కళ్ళు తాగుదామని రథం మండలంలోని ఎల్‌జిబి నగర్ దగ్గర ఈతవనానికి తీసుకొని రాగా అప్పటికే అక్కడే ఉన్న చాకలి రాజుతో సహా కలిసి కళ్ళు సేవించారు. మత్తులో ఉన్న మృతున్ని చాకలి రాజు చాకలి సుబ్బరాయప్పలు కత్తితో డొక్కలో పొడిచి గొంతు కోసి దారుణంగా హత్య చేశారు. తదనంతరం మృతుని వివరాలు గుర్తుపట్టకుండా మృతదేహాన్ని 80%కాల్చివేశారు. కేసులో భాగంగా ముద్దాయిలు మృతుని భార్యతో పాటు చాకలి రాజు చాకలి సుబ్బరాయప్పలను శుక్రవారం నాడు అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్‌ఫోన్లు స్వాదీనం పరుచుకుకున్నామన్నారు. పట్టణంలోని మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచామన్నారు. గుర్తుతెలియని వ్యక్తి హత్య కేసులో మూడు రోజుల్లోనే కేసును చేదించిన పెనుకొండ సీఐ రాఘవన్, రొద్దం ఎస్సై నరేంద్ర, పరిగి ఎస్సై రంగడు, ఏఎస్సై మురళి, హెడ్‌కానిస్టేబుల్ ఆదినారాయణ, నాగరాజు, మహిళా హెడ్‌కానిస్టేబుల్ రేణుక దేవి, మహిళా పోలీస్ కానిస్టేబుల్ గాయత్రి, కానిస్టేబుల్ దస్తగిరి, జనార్ధన్, ధనుంజయ, లక్ష్మికుమార్‌లు ఎస్పీ రత్న అభినందించారు.

మానవుని నిస్వార్థసేవలే జీవితానికి ప్రామాణికంగా గుర్తించాలి

-జెవివి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్‌యాదవ్

గుత్తి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మాట్లాడుతున్న హరిప్రసాద్‌యాదవ్

మానవుని నిస్వార్థసేవలే జీవితానికి ప్రామాణికంగా గుర్తించాలని జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎస్.హరిప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని రజాపురంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలిక కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానవతా మూర్తి మదర్‌థెరిస్సా, ఆర్డీటి సంస్థ ఫాదర్ ఫెర్రర్ తుదిశ్వాస వరకు సేవలందించారని విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో వుండి సామాజిక స్పృహను పెంపొందించుకుని మంచి ఉత్తీర్ణతతో పాసై జీవితంలో స్థిరపడి తరువాత సేవామూర్తులను ఆదర్శంగా తీసుకుని సామాజిక సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ వృద్ధాశ్రమాలు, అనాధాశ్రమాల్లో సామూహిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వెనుకబడిన గ్రామాలను దత్తత తీసుకుని పురోగతి సాధించే విధంగా కృషి చేయాలని ఆయన తెలియచేశారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎంవిఆర్ విజయ, వైస్‌ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయినిలు నాగసులోచన, నాగమణి, చంద్రకళ, పుష్పలత, శశికళ, నళినీకుమారి, అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

మరెడ్డిపల్లిలో భూ రీసర్వే గ్రామసభ

గోరంట్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త

గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని మరెడ్డిపల్లి గ్రామ రెవెన్యూ విలేజ్ కేంద్రంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు భూ రీ సర్వే కార్యక్రమంలో భాగంగా గ్రామంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ దాతయ్య, సచివాలయం సర్వేయర్ శ్రీకాంత్, విఆర్ఒ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నరసింహప్ప, ఆదినారాయణ, శీనప్ప, రంగప్పల సమక్షంలో ఈ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో భూ సమస్యల పరిష్కారం కోసం దాదాపు 50 మందికిపైగా రైతులు అధికారులకు ఫిర్యాదులు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణపై శిక్షణ

గుంతకల్లు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పట్టణంలోని రైతు సేవా కేంద్రంలో శుక్రవారం క్షేత్రస్థాయి సిబ్బందికి పంటల సస్యరక్షణపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. క్రాప్ లైఫ్ సిస్టం అనే ఆన్‌లైన్ యాప్ ప్రాముఖ్యత అప్లికేషన్ ఉపయోగంపై ఆత్మ పిడి మద్దిలేటి అవగాహన కల్పించారు. వేరుశనగ, కంది, తదితర పంటల్లో వచ్చే చీడపీడల కారణంగా కలిగే నష్టాలు వాటిని గుర్తించడం వంటి అంశాలపై ప్రయోగాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిని స్వాతి, డిఆర్‌సి ఏఇఒ ప్రసాద్, విఎఎల

08ATP27_08ATP27.qxd 25-10-2024 PM 11:13 Page 1

బిజెపి నాయకుడుని సన్మానించిన దళిత సంఘాలు

గోపినాథ్ సన్మానిస్తున్న దళిత సంఘాల నాయకులు

పెనుకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త:
నియోజకవర్గం బిజెపి పార్టీ సభ్యత్వ ఇన్‌చార్జ్, త్రిపుర రిసార్ట్ యజమాని గోపీనాథ్(ఆస్ట్రేలియా)ను స్థానిక దళిత సంఘాలు ఘనంగా సన్మానించారు. పట్టణ సమీపంలో షీప్ ఫారం వద్ద వెలసిన త్రిపుర రిసార్ట్లో ఆయనను ఎంఆర్‌పిఎస్, పలు దళిత సంఘాలు శాలువా కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఆయన గత కొన్నేళ్లుగా పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొని శక్తివంచన లేకుండా పేదల సంక్షేమానికి కృషి చేయడం పట్ల ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రామాంజినేయులు, నరసింహులు, బాబయ్య, చలపతి, సుధాకర్, నారాయణలు పాల్గొన్నారు.

మహిళా పోలీసులు అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలి ఎస్సై వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై వెంకటేశ్వర్లు

పెనుకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త:
మహిళా పోలీసులు గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో మహిళా పోలీసుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో పేకాట, మట్కా, మహిళలపై అత్యాచారాలు, అక్రమ మద్యం అమ్మకాలు, గృహ హింస వంటి కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసే అంశంపై గ్రామాలలో సభలు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచాలన్నారు. గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు పై ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

అంగన్‌వాడి ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు

ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న దృశ్యం

గుంతకల్లు, అక్టోబర్ 25 ప్రభాతవార్త
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాయలంలో అంగన్‌వాడి ఆయా పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీ ఏర్పడిన మూడు ఆయా పోస్టులకు 8 మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోగా ఇందులో 7 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, పాల్గొన్నారు.

దేశసంపదను దోచిపెడుతున్నారు

- ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

మాట్లాడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య

గుంతకల్లు, అక్టోబర్ 25 ప్రభాతవార్త
ప్రధాని నరేంద్రమోడి ప్రభుత్వం దేశ సంపదను కొంత మంది కార్పోరేటర్లకు దోచి పెడుతోందని ఏఐవైఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ధ్వజమెత్తారు. స్థానికి సిపిఐ కార్యాలయంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సోషల్‌మీడియా వర్క్‌షాపు ముగింపు కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేటర్ల చేతుల్లో కేంద్రీకృతమైన సంపదను పేద ప్రజలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నల్లధనాన్ని వెనక్కి తెస్తామన్న మోడీ మాటతప్పారన్నారు. ప్రతి ఒక్కరి అకౌంట్‌లో 15 లక్షలు వేస్తామని ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా జమచేయలేదన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ప్రతి ఆంధ్రుడు పోరాడాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఏఐవైఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులు పరుచూరి రాజేంద్రబాబు, నక్కి లెనిన్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో 35 వేల పోస్టుల భర్తీ కోసం మెగా డిఎస్‌సి సాధన కోసం ఉద్యమించాలన్నారు. ఎన్నికల వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 20 లక్షల ఉద్యోగాల రూపకల్పన చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

విశ్వవిద్యాలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి

గుంతకల్లు, అక్టోబర్ 25 ప్రభాతవార్త
రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా వున్న ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో 2024-25 సంవత్సరానికి గాను కేవలం 20 నుండి 30 శాతం మాత్రమే సీట్లు భర్తీ చేశారన్నారు. అలాగే పిజి పరీక్షల్లో అర్హత పొందిన వారికి మాత్రమే విద్యాలయాల్లో చదవడానికి అవకాశం కల్పిస్తున్నారని దీనివల్ల చాలా సీట్లు మిగిలిపోతున్నాయన్నారు. ఈ ఏడాది నుండైనా రాష్ట్ర ప్రభుత్వం పిజి ఎంట్రెన్స్ రాయని వారికి అవకాశం కల్పించి సీట్లు భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్, నియోజకవర్గం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వినోద్‌కుమార్, వెంకటనాయక్, నాయకులు అఖిల్, రోహిత్, శివమణి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కుళ్లాయిస్వామి

మాచిదేవస్వామి దేవాలయంలో దేవి పారాయణం

ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

అమరాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
మండలంలోని చిట్నుడుకు గ్రామంలో వెలసిన దివ్యక్షేత్రం శ్రీజగద్గురు మడివాళ మాచిదేవదేవాలయంలో శుక్రవరం శ్రీదేవి పారాయణం వైభవంగా జరిగింది. అదేవిధంగా మాచిదేవస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఆలయ కమిటీ చైర్మన్ సి.సిద్దేశ్వర ఆధ్వర్యంలో విశేషపూజలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కరిబసవేశ్వరస్వామి అర్చకులు చిత్తప్ప, ఆలయ అర్చకులు గురుమూర్తి, నాయకులు తమ్మడేపల్లి నరసింహమూర్తి, విద్యుత్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. గ్రామప్రజలు బసవరాజు, నాగభూషణ, తిప్పణ్ణ, గురుమూర్తి, తదితరులు పాల్గొని విశేష పూజలు నిర్వహించారు.

ప్రారంభమైన మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

వాల్మీకి జయంతి వేడుకలు

అమరాపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
మండలంలోని తమ్మడేపల్లి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గంగపూజ, వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాప కార్యక్రమంతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం కార్యదర్శి బిటి అనిల్‌కుమార్, వాల్మీకి సంఘం అధ్యక్షులు సురేష్, ఉపాధ్యక్షులు హనుమంతరాయప్ప, నాగభూషణ, తదితరులు పాల్గొన్నారు. పెద్దగుండప్ప, చిన్నగుండప్ప ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వాల్మీకి కులబాంధవులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పశుగణన ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

విడపనకల్లు, అక్టోబర్ 25 ప్రభాతవార్త
మండల కేంద్రంలో పశుసంవర్ధశాఖ జాతీయ పశుగణన కార్యక్రమాన్ని శుక్రవారం ఉరవకొండ డిప్యూటి డైరెక్టర్ జి.వెంకటేష్ ప్రారంభించారు. ప్రతి ఇంటిలో ఎన్ని పశువులు వున్నాయో లెక్కించేందుకు ఈ నెల 25 నుండి పశుగణన చేపట్టనున్నారు. ఆవులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లు ఇలా 16 రకాల పశువుల వివరాలు సేకరించి రైతు ఇంటి వద్దనే లెక్కించి డిజిటల్ విధానంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. పశుగణన ద్వారా రైతులకు చేకూరే లాభాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి పి.నరేష్‌కుమార్, సర్పంచు చంద్రశేఖర్, తేదేపా నాయకులు హనుమంతు, రామాంజినేయులు, నాగరాజు, ఎన్యుమెరేటర్ అమ్మానాయక్, పశువైద్యసిబ్బంది, పాల్గొన్నారు.

సిజేరియన్ ఆపరేషన్లు అన్ని వేళలా జరిగేలా చూడాలి

వినతిపత్రం అందచేస్తున్న బివైఎఫ్ఐ నాయకులు

గుంతకల్లు, అక్టోబర్ 25 ప్రభాతవార్త
పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో సిజేరియన్ ఆపరేషన్లు అన్ని వేళలా జరిగేలా చూడాలని బివైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ అజేంద్రరావుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ నాయకులు సురేంద్రబాబు మాట్లాడుతూ గర్భవతులకు ఆపరేషన్లు ఉదయం మాత్రమే చేస్తున్నారని మధ్యాహ్నం 2 తరువాత ఇతర ప్రాంతాలకు రెఫర్ చేస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గైనకాలజిస్ట్ ఒక్కరే వుండడంతో సమస్య తీవ్రమైందని మరో గైనకాలజిస్ట్‌ను నియమించాలని వారు కోరారు. అలాగే ఆసుపత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలని కోరారు.

గుడిబండ హౌసింగ్ ఏఈగా త్రిశూల్

గుడిబండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

హౌసింగ్ ఏఈగా బాధ్యతలు స్వీకరిస్తున్న త్రిశూల్

మండలంలో హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్న భానుప్రకాష్ తలుపుల మండలానికి బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో మండల హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్‌గా త్రిశూల్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేపాక్షి నుంచి బదిలీపై గుడిబండకు రావడం జరిగిందని అలాగే మండలంలోని హౌసింగ్ లభ్యధారులకు అందుబాటులో ఉండి పని చేస్తానని ఆయన తెలిపారు. ఈ క్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్‌పెక్టర్ నరసింహమూర్తి ఆయనకు స్వాగతం పలికారు.

సమాన పనికి.. సమాన వేతనం ఇవ్వాలి

- మున్సిపల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలంటూ ఈ నెల 28న ఆందోళన

మాట్లాడుతున్న మున్సిపల్ కార్మికులు

ధర్మవరం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
ధర్మవరం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలపై సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు,కార్మికుల సంఘం నాయకులు బొగ్గు నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జెవి రమణ, సిఐటియు మండల కన్వీనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారంకోసం ఈ నెల 28వ తారీఖున మున్సిపల్ కార్యాలయంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించడానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా గత వైఎస్ఆర్‌ప్రభుత్వం మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు 16 రోజులు సమ్మె నిర్వహించిన సందర్భంగా కార్మికులకు స్కిల్, సెమిస్కిల్డ్ ఆధారంగా వేతనాలు అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సిఐటియు రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తోందన్నారు. అదే విధంగా హెల్త్ అలవెన్స్ వర్తింపచేయాలని, ఈఎస్ఐ ఆసుపత్రిని ధర్మవరంలో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. వివిధ రకాల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి ఆందోళన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జి.అనిల్, మహేష్, పెద్దన్న, దాసరి సురేష్, ఇంజినీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ అమ్మాకాలు కొనసాగిస్తే కఠిన చర్యలు

- ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న వ్యాపారులకు జరిమాన విధించిన మున్సిపల్ సిబ్బంది

ప్లాస్టిక్ కవర్లను వెలికితీస్తున్న శానిటరీ సిబ్బంది

ధర్మవరం, అక్టోబర్ 25 ప్రభాతవార్త
ధర్మవరం మున్సిపల్ క మిషనర్ ఆదేశాల మేరకు శానిటరీ సిబ్బంది ప్లాస్టిక్ వినియోగంపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మవరం మున్సిపాలిటీలోని వివిధ వాణిజ్య సముదాయాలలో తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగదారులపై నిర్మాణాలు విధించారు. ఎన్టీఆర్ సర్కిల్, అంజమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కొత్తపేట ప్రాంతాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తూ ప్రజలకు అమ్ముతున్న వ్యాపారుల సాపులపై దాడులు నిర్వహించి, వ్యాపారుల వద్ద లభించిన ప్లాస్టిక్‌ను 136 కెజిలకు గాను 21,500 జరిమానా జరిగిందని మున్సిపల్ శానిటరీ అధికారి కేశవ తెలిపారు.

తాడిమర్రి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణవేణి

తాడిమర్రి, అక్టోబర్ 25 ప్రభాతవార్త

నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కృష్ణవేణికి శుభాకాంక్షలు తెలుపుతున్న దేశం నాయకులు

తాడిమర్రి మండలం పోలీస్‌స్టేషన్‌కు ఎస్ఐ కృష్ణవేణి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా దేశం నాయకులు టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ముంటిమడుగు హర్ష, మండల టిడిపి కన్వీనర్ కూచి రాము తదితరులు ఆమెకు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. మంచికి మారుపేరుగా తాడిమర్రి మండలం ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అటువంటి స్టేషన్‌కు ఎస్ఐగా రావడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిడిగల్లు సర్పంచు భూషణ్, మరిమాకులపల్లి జనార్ధన్‌నాయుడు, శివంపల్లి పక్కీరారెడ్డి, ఆత్మకూరు బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. శాంతి భద్రతల విషయంలో దేశం నాయకులందరూ సహకరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. వీరితోపాటు పలు గ్రామాల నుంచి దేశం నాయకులు, ఇతర ప్రముఖులు, ఎస్ఐకి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే తాడిమర్రి పోలీసులు ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ కృష్ణవేణి గాండ్లపెంట నుంచి బదిలీపై తాడిమర్రికి రాగా ఇక్కడ పని చేస్తున్న ఎస్ఐ నాగస్వామి బదిలీపై వెళ్లారు.

వేరువేరు ఘటనలో ఒకరు మృతి ఇరువురి తీవ్రగాయాలు

ధర్మవరం రూరల్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

బోల్తాపడిన ట్రాక్టర్ , గాయపడిన కానిస్టేబుల్

వండ్ల పరిధిలోని చిగిచెర్ల, ఏలుకుంట్ల, సమీపంలో వేరువేరు సంఘటనలో రెండు ప్రమాద ఘటనలు చోటు చేసుకున్నాయి. కొత్తచెరువు పోలీస్ స్టేషన్లలో కానిస్టేబుల్ విధులు నిర్వర్తిస్తున్న ఉపేంద్ర బావమరిది నాగేంద్రలు అనంతపురం పట్టణంలో పని ముగించుకుని టూవీలర్‌లో ధర్మవరం వైపు ప్రయాణిస్తుండగా గొల్లపల్లి పెట్రోల్ పంప్ సమీపంలో చిగిచెర్ల వైపు నుంచి పట్టణం వైపు వస్తున్న కారు టు వీలర్ ఢీ కొట్టడంతో కానిస్టేబుల్ ఉపేంద్రకు తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. నాగేంద్రకు స్వల్ప గాయాలు కాగా ఇరువురిని స్థానికులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ట్రాక్టర్‌బోల్తా వ్యక్తిమృతి..మండల పరిధిలోని ఏలుకుంట్ల గ్రామ సర్పంచు గంగమ్మ కుమారుడు దామోదర్ 40 శుక్రవారం తన పొలంలో ట్రాక్టర్‌తో వ్యవసాయం చేస్తుండగా ఉన్న ఫలంగా ట్రాక్టర్ తిరగడంతో దామోదర్ అక్కడికక్కడే మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు. ఇరువురి ఘటనలపై ధర్మవరం గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఫ్యూచర్ ఆన్ సైన్సు పోటీల్లో అంబేద్కర్ గురుకులం విద్యార్థినుల ప్రతిభ

- జోనల్ లెవెల్ పోటీలకు అర్హత సాధించిన పలువురు విద్యార్థినులు

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ప్రతిభ కనబర్చిన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ జ్ఞాన ప్రసూన, ఇతర ఉపాధ్యాయులు

కొర్రపాడు గురుకుల పాఠశాలలో గురువారం జరిగిన ఫ్యూచర్ ఆన్ సైన్సు కార్యక్రమంలో ఉరవకొండ పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనబర్చారని ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞాన ప్రసూన శుక్రవారం తెలిపారు. హ్యూమానిటీస్/సోషియల్ సైన్సు కింద 7వ తరగతి విద్యార్థినులు బి.మైథిలి, శరణ్య, శ్రీరాగశ్రీలు ప్రదర్శించిన ఫారెస్ట్ అనే అంశానికి ద్వితీయ బహుమతి లభించింది. ఐసీటీ కింద 5వ తరగతి విద్యార్థినులు వి.వైనవి, జె.మానసలు ప్రదర్శించిన చంద్రయాన్-3 అనే ప్రాజెక్టు నమూనాకు మోదటి బహుమతి లభించింది. సీనియర్ విభాగంలో 9వ తరగతి విద్యార్థినులు ఎం.మాన్యశ్రీ, ఎం.అమృతలక్ష్మిలు ప్రదర్శించిన సేవ్ ఫార్మర్స్ ఆన్ ఎలక్ట్రిక్ షాక్ అనే అంశానికి ద్వితీయ బహుమతి లభించింది. జిల్లాస్థాయిలో విజయం సాధించిన విద్యార్థినులు జోనల్ లెవెల్ పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థినులను, వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయినులు ఎన్.సునీత, కె.సుధారాణిలను గురుకులం ప్రిన్సిపాల్ ఆర్.కె.ఎల్.జ్ఞాన ప్రసూన, వైస్ ప్రిన్సిపాల్ ఎం.జయమ్మ అభినందించారు.

పకడ్బందీగా ప్రారంభమైన అఖిల భారత పశు గణన కార్యక్రమం

- మంత్రి స్వగృహం నుండి ప్రారంభించిన పశుసంవర్ధకశాఖ అధికారులు

పశు గణన నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త
21వ అఖిల భారత పశు గణన కార్యక్రమం శుక్రవారం పశు సంవర్ధకశాఖ ఉరవకొండ సబ్ డివిజన్‌లోని 14 మండలాల్లో పకడ్బందీగా ప్రారంభమైంది. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇంటివద్ద నుండి కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమం సూపర్‌వైజర్లైన పశు వైద్యుల ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పశు గణనను చేపట్టారు. కార్యక్రమాన్ని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్, పశు వైద్యశాఖ ఏడీ డాక్టర్ పెద్దన్నతో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద కౌకుంట్ల సర్పంచ్ ఎస్.అంజలి, ఎంపీటీసీ కె.శ్రీనివాసులు, పశు వైద్యురాలు డాక్టర్ బి.శ్రీవిద్య, గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళాకు విశేష స్పందన

- ఉద్యోగాల కోసం 78 మంది అభ్యర్థుల ఎంపిక

జాబ్ మేళా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వై.సురేష్‌బాబు



ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో నిర్వాహకులు

ఉరవకొండ, అక్టోబర్ 25 ప్రభాతవార్త
వండ్ల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన కనిపించిం ది. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వై.సురేష్‌బాబు అధ్యక్షతన జరిగిన జాబ్ మేళాలో టాటా ఎల క్ట్రానిక్స్, ముతూట్ గ్రూప్, బెల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ తదితర కంపెనీలు పాల్గొని జాబ్ మేళాకు హాజరైన ఇంటర్, డిగ్రీ, డిప్లొమో, ఐటీఐ చదివిన 135 మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 78 మందిని ఉద్యోగాల కోసం ఎంపిక చేశారు. ఇందులో ముతూట్ గ్రూప్ 13 మందిని, టాటా ఎల క్ట్రానిక్స్ 25 మందిని, బెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు కంపెనీ 37 మందిని ఎంపిక చేసింది. ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వై.సురేష్‌బాబు మాట్లాడుతూ జాబ్ మేళాలో 78 మంది అభ్యర్థులు ఉద్యోగాల కోసం ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీలు నెలకు 10,000 రూపాయల నుండి 19,000 రూపాయల వరకు జీతాన్ని, ఇతరత్రా సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ కో ఆర్డినేటర్ టి.జయలక్ష్మి, జీపీటీ ఇంచార్జ్ పి.అనీల్, కళాశాల ప్రాంగణ నియామకాధికారి ఎస్.అలిహాఫ్ హుసేన్, సివిల్ ఇంజనీరింగ్‌శాఖ హెచ్ఓడీ డా॥ఎన్.సులోచన, సీడప్ కో ఆర్డినేటర్ ఎం.మల్లికార్జున పాల్గొన్నారు.

జనాభా లెక్కల మాదిరిగానే పశుగణన కార్యక్రమం

రాయదుర్గం, అక్టోబర్ 25 ప్రభాతవార్త:
పశుగణన అనగా జనాభా లెక్కల మాదిరిగానే పశువుల సంఖ్యను లెక్కించుటకు భారత ప్రభుత్వం 21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం చేపడుతుందని పశువైద్యాధికారి డాక్టర్ డి.సూర్యనారాయణరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పశుగణన అక్టోబర్ 25వ తేదీ నుండి ఫిబ్రవరి 28వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ పశుగణలో భాగంగా విషయ సేకరణ దారులు ఏన్యూమరేటర్‌లకు సమగ్ర సమాచారం అందించాలన్నారు. తద్వారా పశురంగ పథకాల రూపకల్పనకు సహకరించాలన్నారు. అన్ని గ్రామాల్లో మరియు పట్టణం నందు పశుగణన జరుగుతుందుని, దానికి గాను ప్రజలదరు సహకరించాలని ఆయన కోరారు.

04ATP25_04ATP25.qxd 25-10-2024 PM 10:55 Page 1

నగరంలో గుంతల రోడ్లు, చెత్తాచెదారం కనిపించకూడదు

- త్వరలో అనంతలో బిసి భవన్, కాపు భవన్ - స్థలం సేకరించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం - ఆర్ అండ్ బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశం

- వంక ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వండి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో త్వరలో బిసి భవన్, కాపు భవన్ నిర్మించబోతున్నామని, ఇందుకోసం స్థల సేకరణ చేయాలని మున్సిపల్ అధికారులను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశించారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. నగరంలో ఉన్న పరిస్థితుల గురించి ఆయన చర్చించారు. నగరంలో కొన్ని చోట్ల గుంతలు పడ్డ రోడ్లు కనిపిస్తున్నాయని, వాటిని వెంటనే మరమ్మత్తులు చేపట్టాలన్నారు. ప్రధాన రహదారుల తోపాటు స్లమ్‌లో అయినా సరే రోడ్లపై చెత్తా చెదారం కనిపించకూడదన్నారు. మరోవైపు వంకల పరిధిలో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్న వారికి నోటీసులు ఇవ్వాలన్నారు. ఇలాంటి నిర్మాణాల వలనే చిన్న పాటి వర్షం వచ్చినా, కాల్వల్లో నీరు ప్రవహించక, కాలనీల్లోకి నీరు వస్తోందన్నారు. అందుకే ముందు ఆక్రమణలు తొలగించాలన్నారు. మున్సిపల్ ఓపెన్ సైట్స్ ఆక్రమణలకు గురి కాకుండా ఫెన్సింగ్ వేసి.. ఇది మున్సిపల్ స్థలం అన్న బోర్డులు కూడా పెట్టాలన్నారు. మరోవైపు రోడ్లపై ఆవులు, ఇతర పశువులు ఎక్కడిబడితే అక్కడ కనిపిస్తున్నాయని, దీనిపై ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. పశువుల యజమానులకు స్పష్టంగా హెచ్చరికలు జారీ చేయాలని, అప్పటికీ వినకపోతే వాటిని గోశాలకు తరలించాలన్నారు. విధి నిర్వహణలో మీకు ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురా వాలన్నారు. అనంతపురం నగరాన్ని సుందరంగా తీర్చి దిద్దడమే మీ పాత్ర చాలా ముఖ్యమని, అందరి సహకారంతో నగరాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా ఉంచాలనేది నా ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మీరంతా బాధ్యతగా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

21వ అఖిలభారత పశుగణన పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

21వ అఖిలభారత పశుగణన కార్యక్రమం అనంతపురం జిల్లాలో శుక్రవారం నుండి ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అనంతపురంలోని కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో 21వ అఖిలభారత పశుగణనకు సంబంధించిన గోడపత్రికలు, బ్రోచర్లు, స్టిక్కర్లు, సూచన పుస్తకాలను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశమంతా 21వ అఖిలభారత పశుగణన ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం అక్టోబర్ 25 నుండి 2025 ఫిబ్రవరి 28వతేదీ వరకు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలన్నారు. జిల్లాలో 6.20 లక్షల కుటుంబాలు వున్నట్లు అంచనా వేశామన్నారు. పట్టణ ప్రాంతాల్లో 3 వేల ఇళ్లు, గ్రామీణ ప్రాంతాల్లో 2 వేల ఇళ్లకు ఒక ఇనుమేరేటర్‌ను నియమించడం జరిగిందని జిల్లాలోని 31 మండలాల్లో 493 గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని సందర్శించి పశుగణన చేపట్టేందుకు అధికారులు, సిబ్బంది అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. పశుగణనలో భాగంగా గణన ప్రక్రియ పూర్తయినట్లు చిహ్నంగా ప్రతి ఇంటి ముందు తలుపు కుడి ఎగువ మూలలో స్టిక్కర్లు అతికించాలని తెలిపారు. ఈ పశుగణన ద్వారా పశువులు, గేదెలు, గొర్రెలు, మేకలు, పందులు, గుర్రాలు, విదిధ రకాల కోళ్లు, పశులతో పాటు 16 రకాల పెంపుడు జంతువులపై జా తుల వారిగా సమాచారాన్ని సేకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పశుసం వర్ధకశాఖ జెడి వెంకటస్వామి, డిడి రమేష్‌రెడ్డి, ఏడిలు శ్రీలక్ష్మి, రాధిక, డివిఎల్‌ఒ రంగారెడ్డి, పశు సంవర్ధశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పశుగణన గోడపత్రిక ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

మెడికల్ కళాశాలకు ఏ అవసరం ఉన్నా నేనున్నాను - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపుంర సర్వజనాసుపత్రి, మెడికల్ కళాశాలకు ఏ అవసరం ఉన్నా, నేను కచ్చితంగా దానిపై స్పందిస్తానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన పిజి విద్యార్థుల ఫ్రెషర్స్‌డేలో ఆయన ఎంపి అంబికా లక్ష్మినారాయణతో కలిసి పాల్గొన్నారు. మెడికల్ కళాశాల బృందం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆసుపత్రిలో ఉన్న సమస్యలను మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని అన్నారు. 28 కోట్ల రూపాయలతో భవనాలు కూడా నిర్మిస్తున్నట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ త్వరితగతిన చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని దగ్గుపాటి అన్నారు. పిజి విద్యార్థులంతా భవిష్యత్తులో ఒక మంచి వైద్యులుగా సమాజంలో గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. వైద్యులుగా సేవాభావాన్ని కలిగి ఉండాలని ఇది నా వైపు నుంచి విజ్ఞప్తి అని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పిజి సీట్లు సాధించే దిశగా అందరం కలిసి పని చేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎంపిలు

మళ్లీ సొంత గూటికి 44వ డివిజన్ కార్పొరేట్ శాంతి సుధ

- 150 కుటుంబాలతో కలిసి టిడిపిలో చేరిక

- పార్టీలోకి వచ్చిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

.వైసీపీ అధికారంలో ఉన్నప్పటికీ స్వతంత్ర అభ్యర్థిగా గత మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన 44వ డివిజన్ కార్పొరేటర్ శాంతి సుధ సొంత గూటికి చేరుకున్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సమక్షంలో ఆమెతోపాటు ఆమె భర్త మధుసూధన్‌గౌడ్ అలాగే 150 కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరారు. వీరందరికీ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శాంతి సుధ మాట్లాడుతూ.. తాము 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలోనే ఉన్నామని, అయితే గతంలో అనుకోని కారణాలతో బయటకు వెళ్లాల్సి వచ్చిందన్నారు. స్వతంత్ర్య అభ్యర్థిగా 44వ డివిజన్ కార్పోరేటర్‌గా గెలిచానన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారు. అందుకే అన్ని పార్టీ వారు, అన్ని వర్గాల వారు టిడిపి వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆది నారాయణ, రాష్ట్ర నాయకులు కొండవీటి సుధాకర్ నాయుడు, గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

సంపూర్ణ పోషణ స్వస్త జీవన కార్యక్రమం ఆహార దర్శన్

-న్యూట్రిబైట్ ఎక్స్పో, ఆహార వికాస్-పోస్టర్ ప్రదర్శన

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

సంపూర్ణ పోషణ స్వస్త జీవనం కార్యక్రమంలో భాగంగా, ఎస్ఎస్బిఎన్ కళాశాల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, మైక్రో బయాల జీ, న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఆహార దర్శన్-న్యూట్రిబైట్ ఎక్స్పో, ఆహార వికాస్-పోస్టర్ ప్రదర్శన కార్యక్రమాన్ని శుక్రవారం రూసా భవనం క్వాడ్రాంగిలో ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఎస్బిఎన్ కళాశాల, ఎస్వీ డిగ్రీ కళాశాల, పివికెకె డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్కె యూనివర్సిటీ రిజి స్ట్రార్ డాక్టర్ ఇ.రమేష్‌బాబు, అధ్యక్షులు పివి రమణారెడ్డి, సెక్రెటరీ డా.కె.నిర్మలమ్మ, జిసి సభ్యులు డా.యం.రవీంద్ర, ఎ.ఎర్రిస్వామి, ప్రిన్సిపాల్ డాక్టర్ సి.ప్రభా కర్‌రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో జంక్ ఆహారం, కలుషిత ఆహార పదార్థా లు తినడం వల్ల 60 సంవత్సరాలలో రావలసిన జబ్బులు 20 సంవత్సరాల నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. న్యాయ నిర్ణేతలుగా డా.హిమబిందు, డాక్టర్ జబీన్, జైభా షహనాజ్ పాల్గొన్నారు. ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం అధజపతి డా.సాయి రామలింగరెడ్డి, అధ్యా పకుల సి.మంజువాణి, గౌసియా బేగం, స్వాతి రాణి, శ్రావణిక, మౌనిక, అస్పియా తదితరులు పాల్గొన్నారు.

ఆహార దర్శన్-న్యూట్రిబైట్ ఎక్స్పో, ఆహార వికాస్-పోస్టర్ ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యం

- మెప్మా బజార్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే దగ్గుపాటి - మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా బజార్ ఏర్పాటు

- మహిళా మార్టులు,మెప్మా బజార్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్న దగ్గుపాటి

అనంతపురం అర్బన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే మా ప్రభుత్వ లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మహిళా సంఘాల సభ్యులను ప్రోత్సహించే కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద మెప్మా బజార్ ఏర్పాటు చేశారు. దీనిని ఎంపి అంబికా లక్ష్మినారాయణతో కలసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. అక్కడ మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన వస్తువులు, వస్త్రాలు, ఇతర పిండి వంటలను ఎంపి ఎమ్మెల్యే పరిశీలించారు. కొన్ని వస్తువులను చూసి మహిళల్ని అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. పట్టణాల్లోని స్వయం సహాయక సంఘాల సభ్యులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడడంతోపాటు సుస్థిర జీవనోపాధిపై అధికారులు దృష్టిసారించాలన్నారు. మహిళలు అనుకుంటే ఎందులో నైనా రాణించగలరని, అందుకే వారికి వచ్చిన పనిని ఒక కుటీర పరిశ్రమంగా మార్చాలన్నారు. మెప్మా అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెప్మా బజారులు మరిన్ని ఏర్పాటు చేసి వారు తయారు చేసిన వాటిని కొనుగోలు చేసే విధంగా ప్రచారం కూడా చేయాల్సిన అవసరం ఉందన్నారు. మరోవైపు మహిళా మార్టులు అనంతపురం నగర పరిధిలో ఏర్పాటు చేసేందుకు సరైన భవనాలు చూడాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచించారు.

మెప్మా బజార్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

ఈ ఆదివారం జీ తెలుగులో పూరిజగన్నాథ్-రామ్ పోతినేని డబుల్‌స్మార్ట్

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని, కావ్యథాపర్ జంటగా నటించిన మాస్ ఎంటర్‌టైనర్ డబుల్ ఇస్మార్ట్ సినిమాను ఈ వారం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జి తెలుగులో ఈ ఆదివారం అక్టోబర్ 27న సాయంత్రం 6 గంటలకు ప్రదర్శన కానుంది. పూరిజగన్నాథ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా కథ అంతర్జాతీయ మాఫియా డాన్ బిగ్ బుల్ (సంజయ్‌దత్)చుట్టూ తిరుగుతుంది. అతను గ్లియోమా నిర్ధారణ అయిన తర్వాత మరణం నుండి తప్పించుకోవడానికి ఆరాటపడతాడు. అతని జ్ఞాపకశక్తిని మరొక మెదడుకు బదిలీ చేయడం వల్ల అతను అమరుడవుతాడని ఒక శాస్త్రవేత్త సూచించడంతో అందుకు సరిపోయే వ్యక్తి కోసం అన్వేషణ మొదలవుతుంది. ఆ అన్వేషణలో హైదరాబాద్‌లోని శంకర్ (రామ్‌పోతినేని) సరైన వ్యక్తిగా గుర్తించడంతో బిగ్‌బుల్ మెమరీ ట్రాన్స్‌ఫర్ జరుగుతుంది. ఆ తర్వాత ఏం జరుగుతుందనే విషయం తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే డబుల్ ఇస్మార్ట్ సినిమా చూడాల్సిందే. రామ్‌పోతినేని, కావ్య థాపర్ జంటగా నటించిన ఈ సినిమాలో సంజయ్‌దత్, గెటప్‌శ్రీను, అలీ, షాయాజి షిండే, ఝాన్సీ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు. యాక్షన్, కామెడీ, థ్రిల్లింగ్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ మాస్ ఎంటర్‌టైనర్‌ని జీ తెలుగు వేదికగా ఈ ఆదివారం మీరు తప్పకుండా చూడండి.

డబుల్ స్మార్ట్ మూవి పోస్టర్

వాడివేడిగా సర్వసభ్య సమావేశం - అధికారులపై జెడ్‌పిటిసి ఆగ్రహం

యల్లనూరు, అక్టోబర్ 25 ప్రభాతవార్త

పంచాయతీల సర్పంచులు తీర్మాణాలకే పరిమితమా గ్రామాల్లో అభివృద్ధి చేయడానికి వారు అవసరం లేదా అని అధికారులపై జెడ్‌పిటిసి భోగతి ప్రతాప్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి గంగాదేవి అధ్యక్షతన ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా ఇటీవల మృతి చెందిన మండల వైస్ఎంపిపి-2 వెంకటరంగయ్య మృతి పట్ల ఆయన ఆత్మకు శాంతి కలగాలని 5 నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఏఒ రామకృష్ణుడు మాట్లాడుతూ మండలంలో 23,456 మంది రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసుకున్నారని వాటికి సంబం ధించి ప్రభుత్వమే ఇన్సూరెన్స్ చెల్లించిందన్నారు. అలాగే పప్పుశనగ కావాల్సిన రైతులు సబ్సిడీతో దొరుకుతాయి తీసుకోవచ్చన్నారు. అనంతరం ఆయా శాఖల అధికారులు వారికి సంబంధించిన అంశాల గురించి చదివి వినిపి ంచారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ తహశీల్దార్ శేషారెడ్డి, ఇఒఆర్‌డి మనోహర్, ఎంఇఒ చంద్రశేఖర్, డాక్టర్ లోకేష్‌కుమార్, మండల జెఇ నరేంద్ర, హౌసింగ్ ఏఇ సుప్రజ, ఐకెపి ఏపిఎం ముత్యాలప్ప, ఎంపిటిసిలు తిమూర్తి, లక్ష్మీదేవి, ఆదినారాయణరెడ్డి, సర్పంచులు రామాంజు లరెడ్డి, పెద్ద నాగరాజు, సునీత, పంచాయతీ కార్యదర్శులు సలీం, హర్షవర్ధన్‌రెడ్డి, రెహమాన్, సోము, స్నేహ, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెడ్‌పిటిసి

సమావేశానికి హాజరైన సర్పంచులు

ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాఒ పత్తి సాగు చేసిన రైతులు గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని, కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. గత వారం రోజుల క్రితం క్వింటా పత్తి ఎనిమిదిన్నర వేలు ఉండగా ప్రస్తుతం ఆరు, ఆరున్నర వేలకు పడిపోయింది. ప్రభుత్వం రూ.7,250 మద్దతు ధర ప్రకటించినా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారుల మోసాలు పెరుగుతున్నాయి. పత్తి పంట గిట్టుబాటు కాకపోవడంతో ఈ సంవత్సరం సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది. విత్తనాలు, పురుగు మందుల కల్తీ వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి బదులు కంపెనీలకు ప్రభుత్వాలు అండగా నిలుస్తున్నాయన్నారు. పెరిగిన పెట్టుబడి ఖర్చులు పత్తి రైతులను అప్పుల్లో ముంచాయి. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు రాకపోవడంతో పంట దిగుబడి సగానికి పైగా తగ్గింది. అమలు చేయని ప్రభుత్వ మద్దతు ధర ప్రకటన రైతులను దగా చేయడానికేనన్నారు. జిల్లా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి సిఐఐ (కాటన్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా) కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

శివున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే, మున్సిపల్‌చైర్మన్

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని శుక్రవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, జె.సి ఉమారెడ్డిలు దర్శించుకున్నారు. ముందుగా వారికి ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలోని శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని, శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం వేదపండితులు మంత్రో చ్చారణలతో జె.సి ప్రభాకర్‌రెడ్డి దంపతులను ఆశీర్వదించి స్వామివారి ప్రసాదాలు అందచేశారు.

శివున్ని దర్శించుకుంటున్న జె.సి ఫ్యామిలీ

మెడికల్ కళాశాలకు ఏ అవసరం ఉన్నా నేనున్నాను.. - ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపుంర సర్వజనాసుపత్రి, మెడికల్ కళాశాలకు ఏ అవసరం ఉన్నా, నేను కచ్చితంగా దానిపై స్పందిస్తానని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన పిజి విద్యార్థుల ఫ్రెషర్స్‌డేలో ఆయన ఎంపి అంబికా లక్ష్మినారాయణతో కలిసి పాల్గొన్నారు. మెడికల్ కళాశాల బృందం ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. అనంతపురం సర్వజన ఆసుపత్రిలో ఉన్న సమస్యలను మంత్రి సత్యకుమార్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామని అన్నారు. 28 కోట్ల రూపాయలతో భవనాలు కూడా నిర్మిస్తున్నట్లు వివరించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ త్వరితగతిన చేపట్టేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నానని దగ్గుపాటి అన్నారు. పిజి విద్యార్థులంతా భవిష్యత్తులో ఒక మంచి వైద్యులుగా సమాజంలో గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. వైద్యులుగా సేవాభావాన్ని కలిగి ఉండాలని ఇది నా వైపు నుంచి విజ్ఞప్తి అని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పిజి సీట్లు సాధించే దిశగా అందరం కలిసి పని చేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

కాలు విరిగినా విశ్రాంతి తీసుకోకుండా అభివృద్ధికి పాటుపడుతున్న కమీషనర్

తాడిపత్రిటౌన్, అక్టోబర్ 25 ప్రభాతవార్త

ఆయనకు ప్రమాదం జరిగింది..కాలికి బలమైన గాయాలయ్యాయి. నడవడం కష్టంగా మారింది. విశ్రాంతి తీసుకోవాలని ఎక్కువగా నడవరాదని డాక్టర్లు సలహా ఇచ్చారు, ఒక ఉన్నత స్థాయి అధికారికి ఈ మాత్రం డాక్టర్ సర్టిఫికెట్ చాలు హాయిగా ఇంటి పట్టున వుంటూ విశ్రాంతి తీసుకోవచ్చు. సొంత పనులు చూసుకోవచ్చు ఆయన వేతనం ఖచ్చింగా వస్తుంది కూడా కాగా తాడిపత్రి మున్సిపల్ కమీషనర్ శివరామకృష్ణ ఇందుకు పూర్తి భిన్నంగా కాలు బలంగా దెబ్బతిని నొప్పి ఎక్కువగా వున్నా ఆయన ఖాతరు చేయలేదు. డాక్టర్లు విశ్రాంతి అవసరం అని చెప్పినా పట్టించుకోలేదు. తన బాధను తానే భరిస్తూ వృత్తి ధర్మాన్ని గుర్తుచేస్తూ తన సిబ్బందిని తోడు తీసుకుని విధులకు నడుస్తూ వెళుతున్నాడు. ప్రభుత్వ నిబంధనల మేరకు దోమల నివారణకు, వ్యాధి నిరోధక క్రిములను అరికట్టేందుకు ప్రతి శుక్రవారం డ్రైడేగా ప్రజలను చైతన్యం చేయాలి. ?ఇందులో మున్సిపాలిటీ అధికా రులు కీలకపాత్ర అందుకే స్వయంగా కమీషనర్ శివరామకృష్ణ కదిలారు. రాజు వెంట బంటు అన్నట్లు ఆయన వెంట మున్సిపాలిటీ యంత్రాంగం మొత్తం కదిలింది. దీంతో శుక్రవారం పట్టణంలో ప్రజల సహకారంతో డ్రైడేను విజయ వంతం చేశారు. పట్టణంలో పర్యటిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా వుంచు కోవాలని కమీషనర్ ప్రజలకు హిత వు పలికారు. ఈ సందర్భంగా మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్ రహీంతో కలిసి క్షేత్రస్థాయిలో వెళ్లి పారిశుద్ధ్య పనులుచేపట్టారు. మున్సి పాలిటీలోని పరిరాలను పరిశుభ్రంగా వుంచుకుని స్వచ్ఛ తాడిపత్రిని చేద్దా మని పిలుపునిచ్చారు. విధులు నిర్వహించడం సిబ్బందిని అప్రమత్తం చేయ డం అధికారులకు సహసమే అయినా కాళ్ల నొప్పితో అనారోగ్యంతో వుంటూ తన బాధ ఎవరికి చెప్పకుండా నవ్వుతూ ప్రజలతో మాట్లాడి వారికి పారిశుద్ధ్యంపై బాధ్యతను గుర్తుచేయడం విశేషం.

కాలుకు గాయమైన వార్డులో తిరుగుతున్న కమీషనర్

ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసి జిల్లా విజిలెన్స్ ఎస్పీ

ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిసిన విజిలెన్స్ జిల్లా ఎస్పీ ప్రసాద్

అనంతపురం, అక్టోబర్ 25 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం జిల్లా విజిలెన్స్ ఎస్పీగా బాధ్యతలు తీసుకున్న వైబిపిటిఏ ప్రసాద్, విజిలెన్స్ సిఐ శ్రీనివాసులు, అనంతపురం క్యాంపు కార్యాలయంలో రాష్ట్రాడు ఎమ్మెల్యే శాసనసభ్యులు పరిటాల సునీత, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌ని గౌరవపూర్వకంగా కలిశారు. అనంతరం అనంతపురం హంద్రీనీవా 7వ డివిజన్ ఈఈగా బాధ్యతలు తీసుకున్న జి.శ్రీనివాసులు, విద్యుత్‌శాఖ అనంతపురం ఏఈ సోమశేఖర్ అనంతపురం క్యాంపు కార్యాలయంలో రాష్ట్రాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మని గౌరవ పూర్వకంగా కలవడం జరిగింది.

బఫర్ స్టాక్‌తో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం

- తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన డీలర్లు

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న డీలర్లు

ఓబుళదేవరచెరువు, అక్టోబర్ 25, ప్రభాతవార్త : బఫర్ స్టాక్ ఉన్నందు వల్ల గ్రామాల్లో ప్రజలందరికి నిత్యావసర సరకులు ఇవ్వలేకున్నామని డీలర్లు వేర్వేరుగా తహశీల్దార్ అనంతాచారికి శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ కాలంలో పనిచేసిన డీలర్లు బఫర్ స్టాక్ ఎక్కువగా నిల్వ ఉంచుకోవడంతో రేషన్ పంపిణీలో ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆలస్యంగా వచ్చిన లబ్దిదారులకు స్టాక్ లేదు అనిచెబుతుంటే ఇటు ప్రభుత్వానికి అటు డీలర్లకు చివాట్లు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా బఫర్ స్టాక్ ఉంచుకున్న మాజీ డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. డీలర్లు పిట్టా రామక్రిష్ణారెడ్డి, జెరిపిటి అంజినప్ప, మండోజి ఆరిఫ్‌ఖాన్, షమూన్, బాబు, రమణారెడ్డి, అనీల్, గంగులప్ప, రాజు తదితరులు ఫిర్యాదు చేశారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- నగర మేయర్ మహమ్మద్‌వసీం

అనంతపురం కలెక